TIMES OF VARTHA (24-09-2025)_times of varha main (13-2).qxd 9/24/2025 7:10 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ బుధవారం, 24 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 57 పేజీలు 08 వెల : 6/-






## జస్టిస్ ఘోష్

# కమిషన్ నివేదిక కొట్టేయండి

### హైకోర్టులో స్మితా సబర్వాల్ పిటిషన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఏఐఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కట్టిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంపై జస్టిస్ పిసి ఘోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఇటీవల పూర్తి రిపోర్టును కాంగ్రెస్ ప్రభుత్వానికి అందజేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ రిపోర్టును సవాల్ చేస్తూ మంగళవారం స్మితా సబర్వాల్ హైకోర్టులో పిటిషన్ వేశారు. పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు ముందు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను కొట్టేయండని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులు కూడా హైకోర్టును ఆశ్రయించారు. ఘోష్ కమిషన్ రూపొందించిన రిపోర్టును సవాల్ చేస్తూ.. హైకోర్టులో ఇద్దరు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై రాజకీయ కక్ష సాధిస్తోందని.. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ రిపోర్ట్ ఆ విధంగా ఉందని ఆరోపించారు. ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోలేదని.. ఆ రిపోర్ట్ పై స్టే ఇవ్వాలని పిటిషన్ లో కోరారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టు డ్యామేజీపై జస్టిస్ పిసి ఘోష్ ఆధ్వర్యంలోని కమిషన్ 16 నెలలుగా విచారణ జరిపి రిపోర్టును కాంగ్రెస్ ప్రభుత్వానికి అందజేసింది. కెసిఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్ లతోపాటు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు నిర్మాణ సంస్థలు, ప్రజా సంఘాలను కమిషన్ విచారించి సమాచారాన్ని సేకరించింది. ఈ రిపోర్టును కేబినెట్ కూడా ఆమోదించింది. దీనిపై అసెంబ్లీలో చర్చించిన కాంగ్రెస్ సర్కార్.. దర్యాప్తుకు సిబిఐకి అప్పగించింది.

## మేడారం జాతరకు

# జాతీయ హోదా ఇవ్వాలి

- కుంభమేళాకు వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసీ జాతరకు ఎందుకు ఇవ్వడంలేదు?
- పోరాటానికి, స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజాప్రభుత్వం
- ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- మహాజాతరకు మళ్లీ వస్తా: సీఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మేడారం మహాజాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కుంభమేళాకు కేటాయిస్తున్నట్లుగానే రూ.వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ములుగు జిల్లా మేడారం మహాజాతరలో సమ్మక్క, సారలమ్మ గద్దెలు, ప్రాంగణం పునఃనిర్మాణ పనులను సీఎం ప్రారంభించారు. పునఃనిర్మాణ మాస్టర్‌ప్లాన్‌పై ఆదివాసీలు, గిరిజనులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. "కుంభమేళాకు వేల వేల కోట్లు ఇస్తున్నారు. కానీ, మా ఆదివాసీ కుంభమేళాకు ఒక్క రూపాయి ఇవ్వడానికిగానీ, జాతీయ పండుగగా గుర్తించడానికిగానీ కేంద్రానికి ఎందుకో మనసు రావడం లేదు. కుంభమేళా, ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య మాత్రమే కాదు.. తెలంగాణ ప్రాంతంలో ములుగు అడవుల్లో ఉన్న సమ్మక్క, సారలమ్మ కూడా ఓ గొప్ప దేవాలయం. పోరాట పటిమకు, పౌరుషానికి మారుపేరు. రాచరికంపై తిరుగుబాటు చేసి.. జెండా ఎగురవేసిన సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ పండుగ గుర్తింపు రావాలి. వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్.. ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. పోరాటానికి, పౌరుషానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తిగా నిలుస్తారని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి తల్లులను దర్శించుకుంటున్నానని తెలిపారు. 2023 ఫిబ్రవరి 6న మేడారం సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదం తీసుకుని ఇక్కడి నుంచే పాదయాత్రకు పూనుకున్నానని, దొరల పాలన నుంచి ప్రజాపాలన తీసుకవస్తామని ప్రకటించానని తెలిపారు. ఆ తల్లుల దీవెనలతో ప్రజలు ఆశీర్వదించారని, నేడు అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల, ప్రాంగణ అభివృద్ధి పునఃనిర్మాణ కార్యక్రమం తనకు, మంత్రి సీతక్కకు ఈ జన్మలో లభించిన గొప్ప అవకాశమని సీఎం రేవంత్ అన్నారు. ఇది బాధ్యత కాదని, బాధ్యతతో కూడిన భావోద్వేగమని చెప్పారు. ఈ ఆలయ అభివృద్ధికి తాము ఎన్ని కోట్లయినా ఖర్చుపెడతామన్నారు. ప్రకృతి దేవతల చరిత్ర రాబోయే వందల, వేల ఏళ్లు నిలిచి ఉండేలా గద్దెలు, ప్రాంగణం పునఃనిర్మించేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. గిరిజనులు, ఆదివాసీల సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలని ఆలోచనతో పూజారులు, అదివాసీల అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడకు వచ్చానని అన్నారు. ఆదివాసీల సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా పునఃనిర్మాణ పనులు జరపాలనేదే తమ అభిమతమని స్పష్టం చేశారు. అందుకే అభివృద్ధి పనుల్లో ఆదివాసీలనూ భాగస్వాములను చేస్తామన్నారు. సిమెంట్‌తో కట్టిన ఏ కట్టడమైనా వందేళ్ల జీవితకాలమే ఉంటుందని, రాతితో నిర్మిస్తే వందల, వేల ఏళ్ల జీవితకాలం ఉంటుందని సీఎం తెలిపారు. అందుకే సమ్మక్క, సారలమ్మ గద్దెలు, ప్రాంగణాన్ని రాతితో నిర్మించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ పనులను వచ్చే ఏడాది జాతర ప్రారంభానికి ముందే వంద రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఆలయంతో పాటు జంపన్నవాగు, రహదారుల నిర్మాణం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. మాస్టర్ ప్లాన్ డిజైన్ వీడియోను సభా వేదికపై ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. మాస్టర్‌ప్లాన్‌కు సభికుల నుంచి ఆమోదం తీసుకున్నారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు

# రాష్ట్రం తాకట్టు




### లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు

### మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు - పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధాన మంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు.



## అడ్డు అదుపు లేకుండా ఊరూర జ్యువెలరీ, బంగారు దుకాణాలు

- బంగారం నాణ్యతలను దాచిపెట్టి జోరుగా మార్వాడీల బంగారం వ్యాపారం?
- చేసేదంతా నిబంధనల ఉల్లంఘన, అనైతిక వ్యాపారం?
- గ్రామ గ్రామాన, ఊరూర, జ్యువెలరీ, ఎలక్ట్రికల్, పెయింటింగ్ ఆయిల్, ఐరన్, ప్లంబర్, చాట్ బండార్, హొటల్స్, కిరాణ సముదాయాలలో మార్వాడిల దుకాణాలు

8లో..

# కృష్ణా జలాల్లో వాటాపై రాజీలేని పోరాటం

- తెలంగాణకు చారిత్రక అన్యాయం ఇకపై కొనసాగదు
- కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్ 2 ముందు వాదనలు
- తెలంగాణ హక్కులను తప్పకుండా దక్కించుకుంటాం
- మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కృష్ణా ట్రైబ్యునల్‌లో తుది వాదనలు
- కృష్ణా-గోదావరి జలాల్లో హక్కుల కోసం రాజీలేని పోరాటం
- అల్మట్టి ఎత్తు పెంపు అంశంపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తాం
- రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా రావాలని కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్ 2 ముందు తెలంగాణ వాదనలు వినిపిస్తోందని, మొత్తం 1050 టీఎంసీలలో దాదాపు 70 శాతం అంటే 763 టీఎంసీలను తెలంగాణకు కేటాయించాలని రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 23న ఢిల్లీలో మళ్లీ ప్రారంభమైన కృష్ణ ట్రైబ్యునల్ విచారణల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసు చివరి దశకు చేరుకుందని, ఫిబ్రవరి నుండి తెలంగాణ తుది వాదనలు వినిపిస్తున్నదని ఉత్తమ్ చెప్పారు. ఈ విచారణలు సెక్షన్-3 రిఫరెన్స్ కింద జరుగుతున్నాయని, అన్ని పిటిషన్లు పూర్తయ్యాయని గత కొన్ని నెలలుగా సీనియర్ అడ్వకేట్ ఎస్.వైద్యనాథన్ తెలంగాణ తరఫున వాదనలు వినిపిస్తున్నారని, ఆయనకు మూడు రోజుల సమయం కేటాయించబడిందని తెలిపారు. కృష్ణా ట్రైబ్యునల్ ముందు స్వయంగా నీటి పారుదల శాఖ మంత్రి హాజరుకావడం బహుశా దేశంలో ఇదే మొదటి సారి అయి ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని ఎంతగానో సీరియస్‌గా తీసుకుంతుందో అర్థం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. గత కేటాయింపులను వివరిం చిన ఉత్తమ్ కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1005టీఎంసీలు కేటాయించిందని గుర్తు చేశారు. వీటిలో 811 టీఎంసీలు 75 శాతం డిపెండబిలిటీ ఆధారంగా, 49 టీఎంసీలు 65శాతం డిపెండబిలిటీ ఆధారంగా, 145 టీఎంసీలు సగ టు ప్రవాహాల ఆధారంగా కేటాయించబడ్డాయని వివరించారు. గోదావరి డైవర్షన్ ద్వారా 45 టీఎంసీలు ఇచ్చారని, మొత్తంగా 1050 టీఎంసీలు కేటాయించబడ్డాయన్నారు. సగటు ప్రవాహాల కంటే ఎక్కువగా వచ్చే నీటిని వినియోగించుకోవచ్చని కూడా స్వేచ్ఛ ఇచ్చారని, 2014 లో తెలంగాణ వేరుగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు కొత్తగా బేసిన్ పారామీటర్ల ఆధారంగా వాటాను కోరుతోందని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ డిమాండ్ శాస్త్రీయమైనదని, అంతర్జాతీయంగా అంగీకరించబడిన పారామీటర్ల మీద ఆధారపడి ఉందని పేర్కొన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియా, బేసిన్‌లోని జనాభా, కరవు ప్రాంతం విస్తీర్ణం, సాగు భూములు వంటి అంశాల ఆధారంగా లెక్కలు వేసి 75శాతం డిపెండబుల్ వాటర్‌లో 555 టీఎంసీలు, 65 శాతం డిపెండబుల్ వాటర్‌లో 43 టీఎంసీలు, సగటు ప్రవాహాల నుండి 120 టీఎంసీలు, గోదావరి డైవర్షన్ నుండి మొత్తం 45 టీఎంసీలు తెలంగాణకు రావాలని కోరుతున్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
24-09-2025


## ఆశా వర్కర్ల స్థానిక సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేద్దాం




### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఈనెల 24న నిర్వహించనున్న ఆశా వర్కర్ల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశా వర్కర్ల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులను అరికట్టాలని, ప్రభుత్వ దవఖానలో ఆశలకు కనీసం గౌరవం లేకుండా డాక్టర్లు వ్యవహరిస్తున్నారని, ఏ ఆశ నడువు ఇక్కడ నుంచి అనే పదాలను వాడుతున్నారని ఆరోపించారు. ఆశలకు రెస్టు రూమ్ అన్నారు కానీ ఇప్పటివరకు ఇవ్వలేదని, రోజురోజుకు అనేక సర్వేలు చేస్తున్నారు ఇప్పటివరకు చేసిన సర్వేల డబ్బులు ఇవ్వలేదు స్థానిక సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిందన్నారు. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదన్నారు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18వవేలు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు, జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారన్నారు. ఇప్పటికీ సమస్యలను పరిష్కరించలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, బాలమణి, సుకన్య, రేణుక, శోభ, నర్స, లలిత, సత్యవతి, విజయ, బాలామణి, లాస్య, కవిత, ఇంద్ర, సునీత, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

### ఎంపీ ధర్మపురి అర్వింద్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాలలో జరిగిన దిశా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పూర్తి గణాంకాలతో సమర్పించాలని ఎంపీ స్పష్టం చేశారు. ఎం.పీ లాడ్స్ నిధులతో జరుగుతున్న పనుల వద్ద శాశ్వత బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక పంపించామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. వరదల వల్ల పొలాల్లో చేరిన ఇసుక తొలగింపుకు ఉపాధి హామీ కూలీలను వినియోగిస్తున్నట్లు చెప్పారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ తిలక్ గార్డెన్‌లో బినామీలు వ్యాపారాలు చేస్తూ అద్దె చెల్లించకపోవడాన్ని సమావేశం దృష్టికి తెచ్చారు. దీనిపై కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రిజర్వ్ ఫారెస్ట్ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

## "నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం"

### డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా పూడికలు తీయించి పునః నిర్మాణం చేపట్టాలని కమీషనర్ కు సూచన

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీ 45 డివిజన్ లో మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బాలహనుమాన్ మందిరం పక్కన ఉన్న అండర్ బ్రిడ్జ్ పాడైపోయి ఉన్నందున వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్న క్రమంలో దాన్ని ప్రస్తుతం మరమ్మత్తు చేసి శాశ్వత పరిష్కారంగా డీపీర్ తయారు చేసి కొత్త బ్రిడ్జ్ నిర్మాణం చేపడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాలని, అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పునః నిర్మాణం చేపట్టాలని కమీషనర్ కు సూచించారు. రాష్ట్రంలో నిజామాబాదు కార్పొరేషన్ ను పారిశుధ్యంలో మొదటిస్థానంలో నిలబెట్టే దిశగా ప్రతి అధికారి, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. నగరంలోని వీధి ద్వీపాల కోరత పెద్ద మొత్తంలో ఉందని వీలైనంత త్వరగా వీధి ద్వీపాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. నిజామాబాదు కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు బీటీ, సీసీ రోడ్లు, డ్రైన్లు, ఓపెన్ జీమ్, పార్కుల అభివృద్ధి, కల్వర్టుల నిర్మాణానికి స్పెషల్ ఫండ్ వంద కోట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యం అని, నగర ప్రజలకు మౌలిక సౌకర్యల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. రాత్రి సమయంలో ఆకాతాయిలు మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే ఏసీపీతో మాట్లాడి రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించేల చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో మున్సిపల్ ఏ ఈ పావని, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, స్థానిక నాయకులు ఆకుల శ్రీనివాస్, నరేష్, బొబ్బిలి వేణు, ఎరన్న బీజేపీ నాయకులు పవన్, ఆనంద్, కాలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన

### ప్రభుత్వ ఆసుపత్రులలో స్పెషల్ పోలీసు ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలి

### మహబూబాబాద్ మెడికల్ కాలేజ్ ఘటనను తీవ్రంగా ఖండించిన జిజిహెచ్, మెడికల్ కాలేజ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మహబూబాబాద్ మెడికల్ కాలేజీ అనుబంధ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌పై దాడి ఘటనకు వ్యతిరేకంగా నిజామాబాద్ మెడికల్ కాలేజీ, జీజీహెచ్ అధ్యాపకులు, వైద్య విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు అధ్యాపకులు, వైద్య విద్యార్థులు నల్ల రిబ్బన్లు ధరించి సంఘీభావం ప్రకటించారు. ఒక అపస్మారక స్థితిలో, 60% కన్నా తక్కువ ఆక్సిజన్ శాతంతో వచ్చిన రోగి మరణానంతరం ఆ రోగి అటెండెంట్స్, వైద్యులపై, మెడికల్ సూపరింటెండెంట్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. డాక్టర్లకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో స్పెషల్ పోలీసు ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్యులు గౌరవప్రదంగా పనిచేయడానికి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సిర్నాపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్




తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ – 16 కబడ్డీ పోటీలకు సిర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 5 గురు విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన వారిలో పాఠశాలలో చదువుతున్న శ్రీనివాస్, విజేష్, దినేష్, అజయ్, రాకేష్ ఉన్నారు. వీరు ముప్కాల్ లో ఈ నేల 25 నుంచి 28 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాజ్ కుమార్ అభినందించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ బూత్ రిపోర్ట్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా షేక్పేట్ పరిధిలో బూత్ రిపోర్టును బాన్సువాడ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమర్పించారు. డిసిసి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి రిపోర్టును అందజేశారు. బూత్ సభ్యులను ఎంపిక చేసి ఈ తుది నివేదిక ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గణేష్, నందు పటేల్, యూ న్యూస్, హర్ష తోపాటు కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.




## శ్రీ దేవి యూత్ ఆధ్వర్యంలో శరన్నవ రాత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం లోని కల్దుర్కి గ్రామ ఫ్రెండ్స్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభించారు. గత 18 సంవత్సరాలుగా శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహింస్తున్నట్లు వివరించారు. 18వ వార్షికోత్సవం సందర్భంగా 9అవతారాల అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామంలో ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలతో సుఖంగా ఉండాలని అమ్మవారిని పూజించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరోజు వివిధ రూపాలలో కొలువుదీరిన అమ్మవారిని ఒక్కొక్క రూపంలో ఒక్కో అవతారంలో విశిష్ట పూజలు అందుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు న్యాలం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యాదవ రావు, కార్యదర్శి అశోక్, సభ్యులు శంకరప్ప, రాము,విద్యాసాగర్ లక్ష్మణ్ ,రవి ,గంగాధర్, పూజారి సిద్దయ్యప్ప, మణికంఠ, నాగు, లక్ష్మణ్, సాయి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మలేషియాలో జరిగే క్లాసికల్ నృత్య ప్రదర్శన పోటిలకు నారాయణ విద్యార్థిని శ్రీయాన్షి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మలేషియాలో యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ, దసరా సంబరాలు క్లాసికల్ నృత్య ప్రదర్శన పోటీలకు నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీయాన్షి ఎంపికైనట్లు ఏజీఎం శివాజీ పార్టీలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజనీ కుమారి మాట్లాడుతు నారాయణ పాఠశాలలో చదువుతోపాటు ఇలాంటి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ఆసక్తి ఉన్న రంగాల్లో నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రోత్సాహాన్ని అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినినీ తెలంగాణ పాఠశాలల జి. యం. గోపాల్ రెడ్డి, డి. జి. యం. వెంకట రమణారెడ్డి, ఎ. జి. యం. శివాజీ, ఉపాద్యని ఉపాధ్యాయులు అభినందించారు.

## చదువే ఆయుధం.. మంచి ఫలితాలు సాధించండి

### ఇంటర్ విద్యా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న

### ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

విద్యార్థులు విద్య సముపార్జనే ఆయుధమని బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఇంటర్ విద్యా జిల్లా ప్రత్యేక అధికారి శ్రీ దాసరి ఒడ్డెన్న సూచించారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన ఫ్రెషర్స్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజామాబాద్ బాలికల కళాశాలలో మంచి మార్కులు కొంతమంది విద్యార్థులు మాత్రమే సాధిస్తున్నారని 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతోపాటు మంచి మార్కులను అందరూ సంపాదించాలని అన్నారు. విద్యార్థులకు విద్యనే ఆయుధమని, వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అధ్యాపకులు విద్యాబోధన చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది అధ్యాపకులేనని అలాగే విద్యార్థులు బాధ్యతాయుతంగా తమ కెరీర్ ను ఇప్పటినుండే తీర్చిదిద్దుకునేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు సెల్ఫోన్లకు, టీవీలకు దూరమైతేనే మంచి ఫలితాలతో పాటు మంచి మార్కులు సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిరోజు ఇంటి వద్ద అధ్యాపకులు బోధించిన పాఠాలను శ్రద్ధగా మరొకసారి చదవడంతో పాటు రోజువారి ప్రణాళిక ప్రకారం అన్ని సబ్జెక్ట్ లు చదివేందుకు సంసిద్ధం కావాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించే కళాశాలకు ఇంటర్ బోర్డు నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. తరగతి గదుల కొరత విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని దాసరి ఒడ్డెన్న హామీ ఇచ్చారు. అతిథిగా హాజరైన జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో బాలికల కళాశాలలో అత్యధిక అడ్మిషన్లతో పాటు అత్యధికంగా మంచి మార్కులు సాధిస్తున్నప్పటికీ ఉత్తీర్ణత శాతాన్ని మరింతగా పెంచేందుకు అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. 100% విద్యార్థులు కళాశాలకు హాజరైనట్టయితే ఖచ్చితంగా ప్రతి ఒక్క విద్యార్థి అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజు మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరంలో 650 అడ్మిషన్ లు అయ్యాయని, రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించామని అన్నారు. గతంలో ఈ బాలికల కళాశాలలో చదివిన విద్యార్థినులు ప్రస్తుతం టీచర్లుగా లెక్చరర్లుగా రాజకీయ నాయకులుగా డాక్టర్లుగా ఉన్నతాధికారులుగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల హిస్టరీ అధ్యాపకులు, జిల్లా అకడమిక్ సెల్ ఆర్గనైసర్ నర్సయ్య ఇద్దరు విద్యార్థినిలు సియా మాచల్, హుజేఫా ఫాతిమా వందకు 99 మార్కులు సాధించగా వారికి వెయ్యి రూపాయల చొప్పున ఇద్దరికి రెండు వేల రూపాయల నగదు బహుమతిని ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న, జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా కళాశాలలో మంచి మార్కులు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ తో పాటు జిల్లా ఇంటర్ విద్యాధికారి జిల్లా ఇంటర్ విద్యా ప్రత్యేక అధికారి బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా ఆటలు...పాటలు...డాన్సులు ప్రదర్శించి సంబరాలు జరుపుకున్నారు. 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ పాటలు, డాన్సులతో ఆహ్లాదకరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ప్రిన్సిపల్ ల సంగం అధ్యక్షుడు చిన్నయ్య, బాల్కొండ ప్రిన్సిపల్ రజీయుద్దిన్ అస్లాం, ధర్పల్లి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్, వర్ని కళాశాల ప్రిన్సిపాల్ కల్పన కుమారి, బాలికల కళాశాల అకడమిక్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యాపకుడు ఫయిముద్దిన్, అమ్మ ఆదర్శ పకళాశాల కమిటీ నాయకురాలు రేఖ తో పాటు కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-09-2025)_times of varha main (13-2).qxd 9/24/2025 7:10 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
24-09-2025



# ‘సికింద్రాబాద్, నాంపల్లి తర్వాత అత్యధిక నిధులు ఇందూరు రైల్వే స్టేషన్ కే’

**2026 - జూన్ లోగా పనులు పూర్తి చేసి**

**ఇందూరు ప్రజలకు అందజేయాలి**

**నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమృత్ భారత్ పథకం ద్వారా రైల్వేస్టేషన్లో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా సికింద్రాబాద్, నాంపల్లి రైల్వే స్టేషన్ ల తర్వాత ఇందూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించబడిందని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి అన్నారు. మంగళవారం నిజామాబాద్ పర్యటనలో భాగంగా ఆయన రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా ముందుగా గతంలో ఉన్న రైల్వే స్టేషన్, ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధికి సంబంధించిన నమూనా ఛాయాచిత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అరవింద్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా త్వరలో మనకు రెండు అదనంగా ప్లాట్ఫామ్ లతో పాటు రెండు అదనంగా రైల్వే లైన్లు వస్తున్నాయన్నారు. దీంతో ఇందూరుకు కొత్తగా రైళ్ల రాకపోకలు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్లు, అదనపు టాయిలెట్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. అదేవిధంగా ప్రతి కోచ్ కి ప్రయాణికుల కోసం స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. దీంతోపాటు ప్రయాణికులు నిలుపుకునేందుకు వారి సౌకర్యార్థం అద్భుతమైన రీతిలో పార్కింగ్ సౌకర్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. రైల్వే స్టేషన్ ప్రవేశద్వారం, ముఖద్వారం అంతా అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకోనున్నట్లు తెలుపుతూ ప్రస్తుతం జరుగుతున్న పనులను పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఇందూరు ప్రజలను అభినందించడం తోపాటు ఇందూరు ప్రజల తరఫున భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఇక రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల విషయాలలో ఒప్పందం ప్రకారం 2026 - జూన్ లోగా పనులను పూర్తి చేసి ఇందూరు ప్రజలకు అందజేయాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. అంతకుముందు రైల్వే స్టేషన్ లోని జరుగుతున్న అభివృద్ధి పనులను కలియతిరిగి పరిశీలించారు. ముందుగా స్టేషన్ సూపరింటెండెంట్ సదాశివుడు ఫ్లవర్ బొకే అందజేసి ఎంపీ అరవింద్ కు, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ సన్నద్ధ శిక్షణ శిబిరం

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన జిల్లా బాలబాలికల జట్లు ఖరారు**

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ బాలబాలికల శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. 35వ రాష్ట్ర స్థాయి కబడ్డీ బాలబాలికల శిక్షణ శిబిరం మంగళవారంతో ముగిసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జట్టుకు ఎంపికైన అండర్ - 16 బాలబాలికల జట్ల వివరాలను ప్రకటించారు. 14 మందితో కూడిన జాబితాను ప్రకటించారు. బాలుర కబడ్డీ జట్టు కోచ్ గా అన్వేష్, మేనేజర్ గా వినోద్, బాలికల కబడ్డీ జట్టు కోచ్ గా సాయిలు, మేనేజర్ గా అనురాధ సమక్షంలో ఈ క్రీడాకారులను ఎంపిక జరిగిందన్నారు. ఈ నెల 17 నుంచి 23 వరకు సన్నద్ధ శిక్షణ శిబిరం నిర్వహించి అత్యుత్తమ ప్రతి పని అయిపోయిన తలను కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ నెల 25 నుంచి 28 వరకు ముప్కాల్ భుదేవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఈ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, పిడీ, పీఈటీలు, జాతీయ మాజీ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ తెలిపారు. ఇటీవల జనగామ జిల్లా కోనూరులో జరిగిన 44వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి వారికి సన్నదత శిబిరానికి ఈనెల 19 నుంచి 21 వరకు బాలురకు హైదరాబాదులోని బానూరు బీడీఎల్ గ్రౌండ్స్ లో, బాలికలకు ఏ ఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ లో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఇందులో నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను తెలంగాణ జట్టుకు ఎంపిక చేశారు. ఇందులో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు జి. రీతిక (తిమ్మాపూర్), శ్రీరోహణ్ (ఉప్పల్వాయి ) తెలంగాణ జట్టులో చోటు సాధించారు. దీంతో వీరిరువురు ఈనెల 25 నుంచి 29 వరకు తమిళనాడు లోని మరవపట్టి దిండిగల్ లో జరిగే 44వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. జిల్లా క్రీడాకారులు జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక కావటం పట్ల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి బీ. శ్యామ్, సలహాదారులు ఎన్వి హనుమంత్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్సింగ్ రావు, కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కిషన్, కిషోర్, రంజిత్, రాజ్ కుమార్ పీడీ, కోశాధికారి రాజేశ్వర్, సంఘ సభ్యులు సురేందర్, నాగేష్, వినోద్, సంజీవ్, సురేష్, శ్రుపాన్, సాయిబాబా, మాధురి, భాగ్యశ్రీ, స్వప్న, భాగ్య అభినందించారు.

## కారేగాం తాండా వాసి రమావత్ లాల్‌సింగ్‌కు డాక్టరేట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



చందూర్ మండలం కారేగాం తాండాకు చెందిన రమావత్ లాల్‌సింగ్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. “సమకాలిన్ హిందీ ఉపన్యాస్ మే ఎక్ సాంప్రదాయక్ సంఘర్ష్ (1950–2000)” అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు. గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో రెండు డిగ్రీలు పూర్తి చేసిన లాల్‌సింగ్, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ, ఆచార్య విశ్వవిద్యాలయంలో మాస్టర్ లైబ్రరీ సైన్స్ చేశారు. 2018లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్.డి సీటు సాధించి పరిశోధన ప్రారంభించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ అవినాష్ జైస్వాల్ పర్యవేక్షణలో ఓపెన్ వైవావోస్ విజయవంతంగా పూర్తి చేశారు. ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ జయకిషన్, నాంపల్లి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జి ప్రశంసలు కురిపించారు. చందూర్ మండలం నుంచి ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన తొలి విద్యార్థి లాల్‌సింగ్. 2009లో తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా లాల్‌సింగ్ చురుకైన పాత్ర పోషించారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో విద్యార్థులను ఒకే జెండా కింద చేర్చి ఉద్యమానికి ఊపిరినిచ్చారు. ఢిల్లీకి వెళ్లి అప్పటి ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్‌ను కలిసి తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని వివరించారు. ఆయన ఆవేదనతో సుష్మా స్వరాజ్ పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు గట్టి మద్దతు ప్రకటించారు. గత ఐదేళ్లుగా పదవ తరగతి, ఇంటర్ ప్రతిభావంతులైన విద్యార్థులకు “టివియువి అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డ్స్” అందజేస్తూ లాల్‌సింగ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ అవార్డులు విద్యార్థులకు కేవలం బహుమతులే కాక, భవిష్యత్తు విజయాలకు ప్రేరణగా నిలుస్తున్నాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. డాక్టరేట్ పట్టా పొందిన లాల్‌సింగ్‌ను అధ్యాపకులు, పరిశోధకులు, గ్రామస్తులు అభినందించారు. ఆయన సాధన విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనులను సత్వరమే పూర్తి చేయాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న పనులను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన పనుల ప్రగతిపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా పాఠశాలలకు మంజూరు చేసిన అదనపు తరగతి గదులు, వాటర్ సప్లై, టాయిలెట్స్ తదితర పనులు ఏ దశలో ఉన్నాయి, ఎన్ని పనులు పూర్తయ్యాయి, ఇంకా గ్రౌండింగ్ కాని పనులు ఎన్ని తదితర వివరాలను ఒక్కో మండలం వారీగా అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల మెరుగు కోసం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ. 42 కోట్ల విలువ చేసే పనులను మంజూరు చేయగా, 23 కోట్ల విలువ గల పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. వివిధ దశలలో కొనసాగుతున్న పనులను వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిధులు అందుబాటులో ఉన్నందున పట్టణ ప్రాంతాల్లోని బడులలో అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన టాయిలెట్స్, తాగు నీరు, విద్యుత్ వసతి వంటి పనులను చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరీ లభించిన పనుల వివరాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, తెలియజేయాలని ఎంఈఓ లను ఆదేశించారు. కాగా, ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఆపార్ ఐ.డీ తప్పనిసరి జెనరేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ లో ప్రవేశాల కోసం అర్హులైన వారందరూ విరివిగా దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఈఓ అశోక్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, వివిధ శాఖల ఇంజినీరింగ్ విభాగం అధికారులు, వివిధ మండలాల ఎంఈఓలు, ఐకేపీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా రమేష్, హనుమంత్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఆర్మూర్ ప్రాంతంలోని పెర్కిట్ నూ గల మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ముందుగా తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం మేరకు నూతన కార్యవర్గాన్ని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా గజ్జల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా నల్లవెంకట హనుమంత్ రెడ్డి, కోశా ధికారిగా కే. కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎన్. వెంకటేశ్వరరావు, జి. ప్రకాష్, వి. మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జి. లక్ష్మణ్, ఎన్. శంకర్, మహమ్మద్ అనీఫ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా బి. మల్లేష్ గౌడ్, ఎం. శ్రీనివాస్, కే. రవీందర్, ఎన్. శ్రీధర్, ఎం. యాదిరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్ గా అడ్వకేట్ ఎల్. భూపతిరెడ్డి, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ గా వై లలితాదేవి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అబ్జర్వర్ గా చంద్ర రెడ్డి, రాష్ట్ర ఒలంపిక్ అబ్జర్వర్గా ఏ.లింగయ్య వ్యవహరించారు.

## గాంధీభవన్ బతుకమ్మ సంబరాల్లో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

టీపీసీసీ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీభవన్ ఘనంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. అదేవిధంగా ఈ బతుకమ్మ సంబరాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయ లక్ష్మి, సాంస్కృతిక శాఖ ఛైర్మెన్ వెన్నెల గద్దర్, గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎన్. ఆర్.ఐ చైర్మన్ వినోద్ కుమార్, సభ్యులు, చెన్నమనేని శ్రీనివాస్, కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, రైతు కమిషన్ మెంబెర్ భవాని రెడ్డి, బొజ్జ సంధ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మండలంలోని ముల్లంగి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు తొలి గృహప్రవేశం మంగళవారం జరిగింది. లబ్ధిదారు మేడే మౌనిక కుటుంబం ఈ సంతోషాన్ని జరుపుకుంది. కార్యక్రమానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి లబ్ధిదారులకు పట్టువస్త్రాలు కానుకగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ పేరుతో పేదలను మోసం చేసిందని, ప్రస్తుత ఎమ్మెల్యే వాగ్దానాలు కూడా అమలు కాలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి పేదల కలలను నెరవేర్చుతున్నారని తెలిపారు. “20 ఏళ్లుగా చిన్న పెంకుటింటిలో గడిపాం. కాంగ్రెస్ ప్రభుత్వం, వినయ్ రెడ్డి కృషితో స్వంత ఇంటి కల నెరవేరింది” అని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు షాలువా కప్పి, పొలాగుచ్చం అందించి సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవిప్రకాష్, మాక్లూర్ సొసైటీ అధ్యక్షుడు బూరోళ్ల అశోక్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, దయాకర్‌రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన యువతికిబంజారా సేవా సంఘం సన్మానం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గిరిజన యువతి నేనావత్ దివ్య,తన అసాధారణ పట్టుదలతో నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నారు. దివ్యకు జోగులాంబ గద్వాల్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించింది.నిరుపేద కుటుంబానికి చెందిన దివ్య, తన తండ్రి నేనావత్ అశోక్ మరణించినప్పటికీ చదువుపై దృష్టి సారించి విజయం సాధించడం ఎంతోమందికి స్ఫూర్తినిస్తోందని బంజారా సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు.ఆమె కఠోర శ్రమను గుర్తించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మంగళవారం ఆమెను ఘనంగా సత్కరించింది.సంఘం తరపున దివ్యకు శాలువా, పూలమాల వేసి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మాట్లాడుతూ... దివ్య సాధించిన విజయం ఆమె పట్టుదల, కష్టానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో మంచి డాక్టర్ అయి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ సత్కార కార్యక్రమంలో ఎడపల్లి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు మెగావత్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి పాతులోత్ శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ గోడ కూలి తండ్రి, చిన్నారి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడనియోజకవర్గం లోని కోటగిరి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్నసమయంలోశీతలావస్థలో ఉన్నరైస్మిల్లోడకూలిపోవడంతో మహేష్ కుమార్, అతని కూతురు మరణించారు. ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి.గతంలోనే యజమానులకు గోడతొలగించాలని విన్నపించిన పట్టించుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలుఅలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాన్సువాడ టౌన్ ఎస్ఐగా ప్రకాష్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ టౌన్ ఎస్ఐ గా ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం బాన్సువాడ లో ముగ్గురు ఎస్సైలు ఉండగా కొత్తగా ప్రకాష్,రాములు, అనే ఇద్దరు ఎస్సైలకు పోస్టింగ్ ఇస్తూ ఎస్పి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బాన్సువాడలో మొత్తం ఐదుగురు ఎస్సైలువిధులునిర్వహిస్తున్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
24-09-2025


# కేసీఆర్ పాలనలో అప్పుల రాష్ట్రం

**అనాలోచిత నిర్ణయాలతో ఖజానా ఖాళీ,**
**8 లక్షల కోట్ల అప్పులు**
**కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**



**టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి/మంచిర్యాల జిల్లా:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు, కేసులు, రాచరిక పాలనతో పాటు రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేశారని కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. మంగళవారం ఆయన నియోజకవర్గ పర్యటనలో పాల్గొని వివిధ కార్యక్రమాల్లో మాట్లాడారు. "బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో అప్పులు 60 వేల కోట్ల నుంచి 8 లక్షల కోట్లకు చేరాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏటా 5 వేల కోట్ల రూపాయలు వడ్డీ కట్టాల్సి వస్తోంది" అని మంత్రి విమర్శించారు. మందమర్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 84 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 6 లక్షల రూపాయలతో నిర్మించిన మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించారు. "ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ఇప్పటివరకు 17 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేశాం. సన్న బియ్యం పంపిణీకి 9 వేల కోట్లు ఖర్చు చేశాం" అని వివేక్ తెలిపారు. "సింగరేణి బొగ్గు గనుల వేలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుపడింది. దీంతో ప్రజలకు ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది. కొత్త గనులు తెచ్చి ఉపాధి కల్పించేందుకు సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. మిషన్ భగీరథ పేరుతో 42 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్కింటికి త్రాగునీరు అందించలేకపోయారు. ఆ పథకం అట్టర్ ఫ్లాప్" అని ఆరోపించారు. 'మహిళా శక్తి సంఘాలకు 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తాం. మహిళలు ఎదిగితే కుటుంబాలు బలోపేతం అవుతాయి. ఉచిత బస్సు ప్రయాణానికి ఇప్పటివరకు 10 వేల కోట్లు ఖర్చు చేశాం. గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకే అందిస్తున్నాం" అని వివరించారు. "10 వేల మంది ఉపాధ్యాయులను నియమించాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాం. అర్హులందరికీ ఇళ్లు అందిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

**మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ హైమ**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** మహిళను బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ హైమ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన యువతి అదే ప్రాంతంలో నివాసం ఉండే వ్యక్తితో మూడు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడగా, వారు తరచూ మాట్లాడుతూ ఉండేవారు. ఈ క్రమంలో నిందితుడు ఆ యువతని ప్రేమిస్తున్నాను అంటూ వెంట పడగా, అది నమ్మి వారు కొద్దిరోజులు ప్రేమలో ఉన్నారు. కొద్ది రోజుల తర్వాత అతని ప్రవర్తన నచ్చక దూరం పెట్టగా, గతంలో ఇరువురు కలిసి దిగిన ఫోటోలను అతను దగ్గర పెట్టుకొని, యువతిని బ్లాక్ మెయిల్ చేస్తూ, బెదిరించా సాగాడు. ఈ విషయమే బాధితురాలు మంచిర్యాల షీ టీం ను ఆశ్రయించడంతో నిందితుడిని అతని కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి, అతని వద్ద గల ఫోటోలను తొలగించి, మంచిర్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించడం జరిగిందని తెలిపారు. మహిళపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే రామగుండం షీ టీం వాట్సాప్ నెంబర్ 6303923700 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్సెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, ఇబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న క్యాంటీన్, మార్చురీ గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. దసరా సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభం లోపు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వైద్య పద్ధతులకు ఆద్యం ఆయుర్వేద వైద్యం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** ప్రపంచంలోని వివిధ వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం ఆద్యం పోసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆర్ఎంఓ భీష్మ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ రకాల వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం పునాది లాంటిదని అన్నారు. నాచురోపతి, యునాని, యోగ ఇతర అనేక పద్ధతులను వినియోగించి అనేక రకాల వ్యాధులను తగ్గించడం జరుగుతుందని తెలిపారు. ఆయుర్వేద పద్ధతుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించవచ్చుని, ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా దైనందిన జీవితంలో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. జిల్లాలో ఆయుష్ వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, మధుమేహం, రక్త పోటు, వివిధ రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ భూతానికి ఇంజనీరింగ్ విద్యార్థి బలి

**ర్యాగింగ్ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** హైదరాబాద్ మేడిపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న సాయితేజ ర్యాగింగ్ భూతానికి బలై, ఆత్మహత్య చేసుకున్నాడని, ర్యాగింగ్ కు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండు బానేష్ మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు పట్టణం వేణునగర్ కు చెందిన సాయితేజ హైదరాబాద్ మేడిపల్లి లోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్టియర్ చదువుతున్నాడని, సీనియర్లు, స్థానిక యువకులు కలిసి సాయితేజను కొట్టి, బార్ కు తీసుకువెళ్లి, 15 వేల రూపాయల బిల్లు చెల్లించాలని వేధించినట్లు సమాచారం ఉందన్నారు. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన సాయితేజ తన తండ్రికి వీడియో మెసేజ్ పంపి, హాస్టల్లో ఉరివేసుకొని ప్రాణాలు వదిలాడని ఆవేదన వ్యక్తంచేశారు. ర్యాగింగ్ కు పాల్పడిన నిందితులు ఎవరైనా చట్టపరంగా కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులు ఇప్పుడిప్పుడే విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎదుగుతున్న క్రమంలో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దారుణమని తెలిపారు. ఇలాంటి సంఘటన వల్ల గిరిజన విద్యార్థులు భయాందోళనకు గురై, విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. కళాశాలలో ర్యాగింగ్ ను నిరోధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, న్యాయపరంగా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అదేవిధంగా కళాశాల యాజమాన్యం బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్ట పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మరకత శివుడి సేవలో కిష్కింద పూరి సినిమా హీరో వెంకటతేజ



**టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ సోమేశ్వర బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం కిష్కిందపురి సినిమా హీరో వెంకట తేజ అయినంపూడి స్వామి వారికి ప్రధాన అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేశం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి హీరోను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. సినిమా విజయవంతం కావడంతో శివయ్యను దర్శించుకోవడానికి వచ్చానని అన్నారు. హీరో వెంట పట్టణానికి చెందిన జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, బొల్లారం ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల శ్రమదానం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-** పట్టణ ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని దొరల బంగ్లా ప్రాంతంలో మంగళవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా సంఘం కార్యాలయం పరిసరాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగింపు కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్య మిత్రులు స్వయంగా పాల్గొని, పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, అందరూ కలసి చేసిన ఈ శ్రమదానం ఫలితంగా సంఘం కార్యాలయ ప్రాంగణం ప్రాంగణం పూర్తిగా శుభ్రంగా, సౌకర్యవంతంగా మారిందని తెలిపారు. మిత్రుల ఈ సమిష్టి కృషి స్థానిక ప్రజలకు ఆద ర్శంగా నిలిచిందని, పర్యావరణ పరిశుభ్రతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను తరచుగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, గౌరవ ఉపాధ్యక్షులు గోన గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతల పోశం లు పాల్గొన్నారు.



## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐబి ప్రాంతంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 300 కోట్ల రూపాయల వ్యయంతో 650 పడకలతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ఆర్డిఓ శ్రీనివాస్ రావు తో కలిసి ఆకస్మికంగా సందర్శించి జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన అర్హులైన బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులతో మాట్లాడి వారు వచ్చిన పనుల వివరాలను తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని, దరఖాస్తులను నిబంధనలకు లోబడి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-** సింగరేణి వచ్చిన వాస్తవ లాభాలపై వాటా ఇవ్వకుండా సింగరేణి కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్)ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ఆరోపించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన కార్యక్రమానికి యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ముఖ్యఅతిథిగా హాజరై, ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా కాసీపేట 2 గనిపై యూనియన్ నాయకులు కారుకూరి తిరుపతి, సారంగపాణి ల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ, 2024-25 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లకు 2360 కోట్లు మాత్రమే ప్రకటించి, 4034 కోట్లు పక్కకు పెట్టడం అంటే సింగరేణి కార్మిక వర్గానికి ఆర్థిక దోపిడికి గురి చేయడమేనని తెలిపారు. ఐదు లక్షలు లాభాల వాటా రావలసిన కార్మికునికి లక్ష 95 వేలకే పరిమితం చేయడం సింగరేణి కార్మిక వర్గం శ్రమను దోచుకోవడమేనని విమర్శించారు. గత సంవత్సరం సింగరేణి అభివృద్ధికై పక్కన పెట్టిన డబ్బులు ఏమయ్యాయో తెలియదు కానీ ఈ సంవత్సరం 34 శాతం లాభాలలో చెల్లిస్తామన్నా మని చెప్పి, 6394 కోట్లలో 2360 కోట్లకే లాభాల వాటా చెల్లింపును పరిమితం చేయడమంటే వాస్తవ లాభాలలో 12.8 శాతం మాత్రమే లాభాల వాటా కార్మిక వర్గానికి చెందిందని వివరించారు. ఇటువంటి ప్రక్రియ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే మొదలైందని, దీనిపై పోరాడాల్సిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు స్పందించకుండా ఆ కార్యక్రమంలో పాల్గొనడం శోచనీయమన్నారు. గత సంవత్సరం సైతం టిబిజికెఎస్ మాత్రమే లాభాల వాటా కోతపై నిరసన ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. ఇకనైనా సింగరేణి కార్మిక సంఘాలు కార్మిక వర్గానికి జరుగుతున్న నష్టంపై కలిసికట్టుగా స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకే 5 గని పిట్ కార్యదర్శి వీరారెడ్డి, ఏరియా నాయకులు సారయ్య, రవి యాదవ్, బొడ్డు మల్లేష్ , మధుసుధన్ రెడ్డి,శివ నాయక్, తోట శ్రీనివాస్, నాయకులు పోషం, శివ, సతీష్, యాదగిరి , వెంకటేష్, రాజేశం, బాలాజీ, భాస్కర్, రాజయ్య లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 24-09-2025



## గార్లపల్లి జగదీశ్వర్ జ్ఞాపకార్థం సాయి భోజన్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత ఆముదాల సమ్మయ్య జ్ఞాపకార్థం దాతలు, ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరిల సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లు సూచించారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్, దాతలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ అల్పాహారం పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు తహశీల్దార్ పి సతీష్ కుమార్ అల్పాహారం పంపిణీ చేశారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలం పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజలకు అల్పాహారం పంపిణీ చేసినట్లు తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని సుధీర దూరం నుండి వేద గ్రామాలకు చెందిన ప్రజలు తమ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చి ఆకలితో బాధపడకూడదనే ఆశయంతో ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశానని తెలిపారు. గత వేసవి నుండి నేటి వరకు ఏదో ఒక రోజు అల్పాహారం అంబలి అన్నదానాలు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే ప్రజలకు అల్పాహారం పంపిణీ చేయడం పట్ల పలువురు రాజకీయ నాయకులు మండల ప్రజలు తహశీల్దార్ సతీష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాథోడ్ గణపతి, కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, పెంచాల రాజలింగు, కొట్టే సంపత్, ఎగుడ రాయమల్లు, రాచకొండ కమల మనోహర్రావు, కార్యాలయం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ను సన్మానించిన ముస్లిం మైనార్టీ నేతలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ లో మంగళవారం పట్టణానికి చెందిన వెనుకబడిన ముస్లిం మైనార్టీలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీల్లో వెనుకబడిన కులాలు ఫకీర్, దూదేకుల కులస్తుల వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినందుకు ముస్లిం సబ్ కాస్ట్, బీసీ బీ నూర్ భాషా కులస్తులు ఆయనను ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో అణిచివేత గురైన ముస్లిం నూర్ భాషా ఫకీర్ కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ సబ్ కాస్ట్ నూర్ భాషా కులస్తులు ఎండి సలావుద్దీన్, ఎండి షరీఫ్, సుకూర్, జమీల్, ఇషాక్, చోటా మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతంగా మెగా జాబ్ మేళా

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని కర్మెల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆదిలాబాద్ కథోలికా మెత్రాసన, డాన్ బాస్కో వారి ఆధ్వర్యంలో చేపట్టినటువంటి మెగా జాబ్ మేళా విజయవంతమయ్యింది. నిరుద్యోగులకు ఉపాధి కల్పన ఉద్దేశంతో కార్మెల్ డిగ్రీ కాలేజ్లో చేపట్టినటువంటి ఉద్యోగమేలకు విశేష స్పందన లభించింది. కార్మెల్ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జేవియర్ రెక్స్, ఫాదర్ జిజో, యువత విభాగ డైరెక్టర్, ఫాదర్ సఫిన్, డోన్ బాస్కో జాబ్ మేళా నిర్వాహకులు డైరెక్టర్ ఫాదర్ జస్టిన్ ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం నేడు సాంకేతిక కృత్రిమ పరిజ్ఞానంతో నడిపించబడుతుందని , ఉద్యోగ అన్వేషణ చేస్తున్న అభ్యర్థులు అందరూ నైపుణ్యాలతో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళాకు దాదాపు 400 పైగా అభ్యర్థులు పాల్గొనగా, 210 మంది ఎంపిక కాగా, 60 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో ప్రసిద్ధి చెందిన 22 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. యువతి యువకుల భవిష్యత్తును చక్కదిద్దడం కోసం ఇలాంటి ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఆదిలాబాద్ పీఠం యూత్ డైరెక్టర్ ఫాదర్ జిజో, ఫాదర్ జస్టిన్ లు తెలిపారు. ఈ జాబ్ మేళ విజయవంతం కావాడానికి ఎంతోమంది సహకరించగా, ప్రత్యేకంగా యూత్ మెంబర్స్ వాలంటీర్లుగా ఎంతో కృషి చేశారన్నారు.

## మత్తు పదార్థాల వ్యాపారం చేస్తే

# కఠిన చర్యలు తప్పవు

### రామాయంపేట్ పిఎస్ నిజాంపేట్ పిఎస్ పరిధులలో ప్రత్యేక తనిఖీలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు రామాయంపేట్ పిఎస్ మరియు నిజాంపేట్ పిఎస్ పరిధులలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీలలో అంటి సబోటేజ్ చెక్స్, నారకోటిక్ చెక్స్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ధాబాలు, కల్లు కాంపౌండ్లు, పాన్ షాపులు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా అరికట్టడం, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ వంటి వాటి విక్రయం పైన నిఘా పెట్టడం అని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. యువత తాత్కాలిక ఆనందం కోసం



జీవితాలను నాశనం చేసుకోవద్దు. గంజాయి రహిత జిల్లా సాధనలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి. ఎవరైనా మత్తు పదార్థాల వ్యాపారం చేస్తున్నారని తెలిసిన వెంటనే డయల్ 100, టెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నాణ్యత ప్రమాణాలు, మిగిలి ఉన్న పనులపై పూర్తి చేయవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు.. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో అత్యాధునిక సాంకేతిక విద్య అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ అనురాధ, డి .ఈ రాందాస్, ఎలక్ట్రికల్ డి ఈ వాణిలత సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం ఘటన.. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా

### చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన కలెక్టర్

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మదర్ శాల ముస్లిం ప్రైవేట్ వసతి గృహంలో వసతి పొందుతున్న బీహార్కు చెందిన 25 మంది విద్యార్థుల్లో 10 మంది కలుషిత ఆహారం కారణంగా వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వారిలో తీవ్రమైన పరిస్థితిలో ఉన్న వారిని 108 అంబులెన్స్ ద్వారా రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించి చికిత్స అందించారు. మంగళవారం రామాయంపేట సిహెచ్సీని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను ఆరా తీశారు. “ప్రస్తుతం విద్యార్థులందరూ సేఫ్ జోన్లోకి వచ్చారు. తక్షణ వైద్య సేవలు అందించిన వైద్య బృందానికి ధన్యవాదాలు” అని కలెక్టర్ పేర్కొన్నారు. కలుషిత ఆహారం సంఘటనపై మెడికల్ కమిటీని ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. “నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, హోటల్స్, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు. ఆరోగ్యంగా ఉండటానికి పరిశుభ్రమైన వంట చాలా ముఖ్యం. వంటకు ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పాత్రలు, కట్టింగ్ బోర్డులు శుభ్రంగా ఉంచాలి, తాజా పదార్థాలు వాడాలి, వండిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రతలో



నిల్వ చేయాలి” అని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రామాయంపేట తహశీల్దార్ రజని, డాక్టర్ శివ దయాల్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రహ్మచారిణి అలంకారంలో భక్తులకు అమ్మవారి దర్శనం

**ఐనవోలు,సెప్టెంబర్23,టైమ్స్ఆఫ్ వార్త:**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీ భ్రమరాంబిక దేవి ఆలయంలో శరన్నవరాత్రులలో మంగళవారం (రెండవ రోజు) అమ్మవారు బ్రహ్మచారిణి అలంకారములో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలలో భాగంగా నిత్యాహ్నికం బాలానుష్టానములు చతుఃస్థానార్చన, కుమారీపూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్, ఆలయ కారనిర్వహణాధికారి కందుల సుధాకర్, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ, శ్రీనివాస్, నరేష్ శర్మ, దేవేందర్, భక్తులు అర్చక సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా ఫ్యామిలీ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో నిర్వహించిన బతుకమ్మ ఆటపాట ఫ్యామిలీ డే వేడుకలు అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షులు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, వేడుకలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ బతుకమ్మ ప్యామిలీ డే ఆట పాట సందర్భంగా ప్రజలందరికీ ముందస్తుగా సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ డే ఆటపాట వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అందరు ఒక్క దగ్గర చేరి ఆహ్లాదంగా గడపాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ ఆట, పాట, డ్యాన్సుల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు రమేష్, సీనియర్ పిఓ శంకర్, అన్ని గనుల ప్రాజెక్ట్ అధికారులు,మేనేజర్లు, సంక్షేమ అధికారులు,మహిళలు, సేవ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు ,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల విద్యాధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్లతో ప్రధానమంత్రి పోషణ్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలోని 747 పాఠశాలలో చదువుతున్న 34 వేల 818 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు రోజు విడిచి రోజు కోడిగుడ్డు అందించడం జరుగుతుందని తెలిపారు. 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం చెల్లింపులు జూలై - 2025 వరకు జరిగాయని, మిగతా పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరలోనే చెల్లించడం జరుగుతుందని, పథకానికి సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 78 శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం కింద లబ్ధి పొందుతున్నారని, 100 శాతం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 11 శాతం పాఠశాలలలో మాత్రమే కిచెన్ గార్డెన్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్స్ (స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం సంబంధిత రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారాన్ని వేడి వేడిగా విద్యార్థులకు అందించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తమ పరిధిలోని పాఠశాలను సందర్శిస్తూ మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వంటశాల, ప్రహరీ గోడల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తరచుగా వైద్య పరీక్షలు చేయాలని, ఎత్తు, బరువు, కొలతలు సేకరించి స్టూడెంట్ హెల్త్ కార్డు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వంట మనుషులు, సహాయకులు వంట చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వంట చేయడానికి నాణ్యమైన సామాగ్రి, తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యత, పోషక ప్రమాణాలను పరీక్షించాలని తెలిపారు. జిల్లాలో భవిత సెంటర్లు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, బెల్లంపల్లి అకాడమీ బ్లాక్ సంబంధించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థినుల సంఖ్య పెంపొందించాలని, కావలసిన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు తెలుగు ఖచ్చితంగా నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొత్తగా నియమించబడిన ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-09-2025)_times of varha main (13-2).qxd 9/24/2025 7:10 AM Page 6





# మనిషాను సన్మానించిన నియోజక వర్గ స్వేరో నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని:**
చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి మనీషా ను మధిర నియోజకవర్గ స్వేరో నాయకులు ఘనంగా సన్మానించారు. 2015 లో ఐదో తరగతి ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి, ఎర్రుపాలెం సోషల్ వెల్ఫర్ గురుకుల పాఠశాలలో ఐదో నుండి పదవ తరగతి వరకు చదివిన ఆమె, పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందిందిలిలి. చిన్నతనం నుండే ఎంబిబిఎస్ సాధించడం లక్ష్యంగా పెట్టుకుని, పేదరిక నిర్మూలనలో తన విద్యను ఆయుధంగా మార్చాలని సంకల్పించింది. తన ప్రయత్న ఫలితంగా NEET ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో ఆల్ ఇండియా 1,90,234 ర్యాంక్‌లిలి, రాష్ట్రస్థాయిలో లిలి3,915 ర్యాంక్‌లిలి సాధించి, ఖమ్మం జిల్లాలోని ఎంబిబిఎస్ మెడికల్ కాలేజీలో సీటు పొందడం ఆనందం కలిగించిందని స్థానికులు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో మధిర నియోజకవర్గ స్వేరో నాయకులు మాట్లాడుతూ, లిలిపేద వర్గాలు ఉన్నత వర్గాలుగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధంలిలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ అధ్యక్షులు శ్యామ్ సుందర్ స్వేరో, ఉపాధ్యక్షులు శివాజీ స్వేరో, ఈసీ మెంబర్ కొమ్ము రవి స్వేరో, స్వేరో నాయకులు కె. రాజేష్, పి. శ్రీనివాస్ యాదవ్, ఎస్.కె.మహ్మద్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మండవలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
తెలంగాణ రాష్ట్రం ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టివిక్రమార్క సిపారసు మేరకు మండల పరిధి చిన్న మండవ గ్రామంలోని అనారోగ్య నిమిత్తం వివిధ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న లబ్ధిదారులు బంధం ధనమ్మ -31500రు, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు 60000రు, గుండ్ల ప్రవీణ్ 22500రు,నారపొగు ఏసోబు 18500రూపాయలు మొత్తం 1,32500రూపాయల చెక్కులను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు గ్రామ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, పర్చగాని సతీష్, ఆత్మకూరి రవికుమార్, మొగిలి వెంకటేశ్వర్లు, దోకుపర్తి గోపాలరావు,పర్చగాని సీతయ్య, వలపట్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు గ్రామస్తులు భట్టి కి ధన్యవాదములు తెలిపారు

## 25న బతుకమ్మ సంబరాలు.. స్థల పరిశీలన చేసిన బారాస నేతలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, ఈ నెల 25న బాన్సువాడలో బతుకమ్మ సంబరాలు జరగనున్నాయి. బారాస పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ వేడుకల్లో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బారాస మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గొంప గోవర్ధన్, నల్లమమడుగు సురేందర్, హన్మంత్ సిందే, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎం.కే. ముజ్జుభోద్దీన్, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా, టీఎస్పీఎస్ మాజీ సభ్యురాలు సుమిత్ర ఆనంద్ తదితరులు హాజరవుతారని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ రైతు బంధు కామారెడ్డి జిల్లా కన్వీనర్ డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, మాజీ బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మాజీ వార్డు సభ్యుడు ఎం. చి. గణేష్, యువ నాయకుడు శివకుమార్ సూరిలు ప్రకటన విడుదల చేశారు.

## వర్ని, రుద్రూర్ మండల కాంగ్రెస్ సమావేశంలో కాసుల బాలరాజు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని, రుద్రూర్ మండలాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. వాటిని ప్రతి ఇంటికి చేరేలా చేయడం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాల్సిందని పిలుపునిచ్చారు. కాసుల బాలరాజు అన్నారు, “కొత్తవారు, పాతవారు అనే భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే ప్రజల విశ్వాసాన్ని బలపరచవచ్చు. ప్రతి గ్రామం, ప్రతి వాడలో కాంగ్రెస్ శక్తిని చాటిచెప్పే విధంగా చేరువ కావాలి. పార్టీ పథకాలు మాత్రమే కాకుండా, ప్రభుత్వ నిర్ణయాలను సమగ్రంగా ప్రజలకు వివరించడం ద్వారా చైతన్యం పెంచాలి.” సభలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాలెక్, రుద్రూర్ మండల అధ్యక్షులు అరుణ్, శంకర్, బారి, మాజీ సర్పంచ్‌లు నేమాని బుజ్జి, కిషన్, నారెడ్ల సాయిలు, మారుతీ, నగేష్, అజయ్, శంషు, మహేబుబ్, పార్వతి, ప్రవీణ్, హరి తదితర నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన పోచారం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం బిర్కూర్ మండల కేంద్రము ఎస్సీ కాలనిలో రూ.65 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం నాడు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర అగ్రోస్ చైర్మన్కాసుల బాలరాజు. ఈ కార్యక్రమం లోమండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, స్థానికులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన ఉత్తమ విద్యార్థిని సన్మానించిన ఏఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు పొందిన మద్నూర్ మండలం హాసన్టాక్లీ గ్రామానికి చెందిన నక్కేవార్ శంకర్ కూతురు శ్రీ చందనను బాన్సువాడ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ, పేద కుటుంబంలో జన్మించిన ఆమె మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సంపాదించడం గొప్పని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండి పేద ప్రజలకు సేవలు చేయాలని కూడా అభిప్రాయపడ్డారు. సన్మాన కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు బొంత రమేష్, శ్రీనివాస్, రాథోడ్ రవీందర్, గైని రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్‌లో పాల్గొని ప్రధానిని కలవండి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
దేశ అత్యున్నత నాయకత్వానికి యువత ఆలోచనలు, సూచనలను ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకునే అవకాశానికి “వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్” పేరిట ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నాయి. ఈ పోటీలను యువజనసేవలు, క్రీడామంత్రిత్వ శాఖ మరియు వారి మేర్ యువ భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. నిజామాబాద్ జిల్లా యువ అధికారిణి శైలీ బెల్లాల్ తెలిపినట్లు, పోటీల్లో పాల్గొనడానికి సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పది వేల మంది యువతను ఎంపిక చేసి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో బహుమతులు అందజేస్తారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచినవారిని ప్రభుత్వ ఖర్చుతో ఢిల్లీకి తీసుకెళ్తారు, అక్కడ దేశాభివృద్ధి వ్యూహాలపై ప్రధానితో చర్చించేందుకు అవకాశం లభిస్తుంది. క్రీస్ పోటీలో పాల్గొనేవారు ఆంగ్లం మరియు 12 భారతీయ భాషల్లో ఏదో ఒక భాషను ఎంచుకోవచ్చు. సెప్టెంబర్ 1 నాటికి వయసు 15%-%29 సంవత్సరాల మధ్య ఉండాలి. మై భారత్ వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్టర్ అయిన తర్వాత, లింక్ ద్వారా క్విజ్‌లో పాల్గొనవచ్చని తెలిపారు.జనరల్ నాలెడ్జ్, మన్ కీ బాత్‌లో ప్రధాని ప్రస్తావించిన అంశాలు, 2014 నుంచి దేశం సాధించిన ఘనతలు, ఊబకాయం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ లోకల్ అంశాలపై ప్రశ్నలు ఉంటాయని అన్నారు.

## పి.హెచ్.సి. కేంద్రంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరం...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



స్వస్తు నారి,స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కంటి వైద్య నిపుణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హనుమాజీపేట్ లో డాక్టర్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో కంటికి సంబంధించిన పరీక్షలు చేసినారు. ఉచిత మందులు రక్త పరీక్షలజరిపించారు. ఈకార్యక్ర మంలో హెచ్ ఈ ఓ రవి,సూపర్వైజర్ పాపా, ఫార్మసిస్టు, లేబర్ అసిస్టెంట్, స్టాఫ్ నర్స్,ఆరోగ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ పాలాభిషేకానికి డీఎస్పీకి ఆహ్వానం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ఇబ్రహీంపేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించనున్న కార్యక్రమానికి హాజరుకావలసిందిగా బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డిని అంబేద్కర్ సంఘం నాయకులు మంగళవారం ఆహ్వానించారు. గత 20 రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహం చూపుడువేలు ధ్వంసం అయిన విషయం తెలిసిందే. గ్రామ మాల మహానాడు నాయకులు చెట్లూరు పెద్ద సాయిలు, బేగరి మొగులయ్య, చెట్లూరు చిన్న సాయిలు కలిసి విగ్రహాన్ని మరమ్మత్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఘనంగా డీఎస్పీ, సీఐ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, డివిజన్ అధ్యక్షుడు దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్‌కుమార్, బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, గైలి రవి, మాల మహానాడు జిల్లా నాయకులు మల్లూరు సాయిలు, అంబేద్కర్ సంఘం మండల నాయకులు వాగ్మారే మారుతి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా కూలిన ఇల్లు, ఆదుకోవాలని డిప్యూటీ సీఎం వద్ద వినతిపత్రం

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని:**
గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నాగిలిగొండ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన చాట్ల మరియదాసు, గీత దంపతుల చిన్న ఇల్లు కూలిపోయింది. రెక్కల ముక్కలతో కట్టుకున్న చిన్న ఇల్లు వర్షపు నీటితో కూర్చుకుపోయి, ఇప్పుడు కుటుంబానికి ఆశ్రయం లేనివైపు మారింది. ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఆ ఇల్లు మాత్రమే ఆశ్రయం కాగా, ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబాన్ని నడిపించుకుంటున్నారు. వర్షాలకు మునిగిన కూలిన ఇంటిని చూసి దంపతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వంట సామాగ్రి, బీరువా, ఫ్రిడ్జ్, టీవీ, ఇతర నిత్యవసర వస్తువులు ధ్వంసం అయ్యాయి. స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి నిమ్మల కవిత, గ్రామ పాలనాధికారి కొమ్ముగిరి సంపత్ కూలిన ఇంటిని పరిశీలించి బాధితులకు ధైర్యం ఇచ్చి, ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. తర్వాత గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, కోశాధికారి పంది మురళిలు బాధితులను పరామర్శించి 50 కేజీలు బియ్యం అందించారు. కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవ తీసుకుని, తమకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
24-09-2025
8

# కెపిహెచ్ బి లో ఇష్టారాజ్యంగా హాస్టల్స్..

## వన్ కాలనీ వన్ స్టాండ్

## హాస్టల్ సమస్యలపై కాలనీ వాసుల సమీక్ష



**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్‌పల్లి:**
కెపిహెచ్‌బి కాలనీని కేంద్రంగా ఉంచి హాస్టల్ వ్యవహారాలపై కాలనీ నివాసితులు, వృద్ధులు, యువత, హాస్టల్ యజమానుల మధ్య మంగళవారం సమావేశం నిర్వహించబడింది. "వన్ కాలనీ వన్ స్టాండ్" అనే నినాదంతో ఈ సమావేశాన్ని లిలిజాన్ మోజెస్, సయ్యద్ రావెల్నాలిలి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వృద్ధులు, 40 ఏళ్లు పై వయసు గల నివాసితులు, స్థానిక కుటుంబాలు, యువత సభ్యుల నుండి కాలనీలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు సేకరించబడ్డాయి. మొత్తం 33 ప్రధాన సమస్యలను గుర్తించి, వాటిని హాస్టల్ యజమానులు, కాలనీ వాసులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కలిసి చర్చించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.
ముఖ్య సమస్యలు, సూచనలు : ప్రతి భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లోనే పార్కింగ్ కేటాయించాలి, స్వీయ సెక్యూరిటీ, ఎమర్జెన్సీ సర్వీసులు సిద్ధంగా ఉండాలి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవ చేయకూడదు, ఆడపిల్లలు, మగపిల్లలు అసభ్యంగా కూర్చోవడం, ఇతర నివాసాల ముందు ఎక్కువ సమయం గడపడం నియంత్రించాలి, హాస్టల్ వాతావరణం పెరగడంతో స్థానిక నివాసితులు ఇతర ప్రదేశాలకు వెళ్లిపోకుండా, అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని నిర్ధారించాలి, సమస్యలను పరిష్కరించకపోత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సమావేశ నిర్వాహకులు తెలిపారు.
సమావేశంలో పాల్గొన్న నాయకులు, ప్రతినిధులు వెంకట్ గౌడ్, అట్లూరి దీపక్, మగ్దుం భాయ్, దిల్షాద్, ముబీన్ భాయ్, దినేష్ నాయుడు, సాయినాథ్ రెడ్డి, తులసి రెడ్డి, విహెచ్‌పి తేజ, మహేష్, ధనలక్ష్మి, వాసు వర్మ, అమర్నాథ్ నాయుడు, బాలు చౌదరి, ప్రమోద్ పవర్, గోవర్ధన్, మోజస్, మహేష్, పవన్ రెడ్డి, కేబుల్ ప్రసాద్, చందు చౌదరి, టంపు, కోటిపల్లి బాబి, ఆదినారాయణ, శ్రీను, వంశీ, దినేష్‌లిలి తదితరులు. కెపిహెచ్‌బి హాస్టల్ వ్యవహారాల్లో వాస్తవిక సమస్యలను గుర్తించి, సమన్వయంతో పరిష్కరించడానికి కాలనీ వాసులు, యువత, వృద్ధులు, హాస్టల్ యజమానులు కలసి ముందుకు రావడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా మహిళా నాయకురాలు ముంతాజ్ పుట్టినరోజు వేడుకలు..

## పాల్గొన్న జనసేన నాయకులు..




**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ 5వ ఫేస్ కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీసు లొ వీర మహిళా నాయకురాలు ముంతాజ్ పుట్టినరోజు సందర్భంగా ముంతాజ్ తో కేక్ కట్ చేసి వారిని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , కలిగినిడి ప్రసాద్ , పోలే బోయిన శ్రీనివాస్ , దాసరి వెంకట్ , నడింపల్లి శ్రీనివాస్ , సిద్దు , పులగం సుబ్బు, వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి నాయుడు , మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు..

## అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పోలీస్ కమిషనర్ ఆదేశాలతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు..

## ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఇసుక నిత్యం అందుబాటులో ఉంటుంది..

## అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు ప్రజల సహకరించాలి : సీఐ డిమధు




**టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్**
మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, మధిర రూరల్, బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో వైరా నది నుండి కట్టలేరు నుండి ఇతర నదుల నుండి ఇసుకను అక్రమ రవాణా చేపడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయటం జరుగుతుందని మధిర రూరల్ సీఐ డి.మధు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో విలేకర్ల చిట్ చాట్ లో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆ రూరల్ పరిధిలోని చిలుకూరు సాయి పురం మాటూరు రామన్నపాలెం ప్రాంతాలలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ మధు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు యధాతధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక వారి వారి ప్రాంతాల్లోని వారికి అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అక్రమ ఇసుక రవాణా నియంతరంలో ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

# చింతకాని ఎస్ఐని కలిసిన పగడాల



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
చింతకాని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి నాయుడు, ఉపాధ్యక్షుడు ఛాట్ల రాజశేఖర్, మద్ధినిలక్ష్మయ్య, జోనల్ ఇన్చార్జి సట్టు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రిసహాయనిధి చెక్కుల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**
పాతర్లపాడు గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1,31, 000 రూపాయల చెక్కులను మంగళవారం రోజున పాతర్లపాడు లో అందించడం జరిగినది .చెక్కులు అందించిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బొర్రా ప్రసాద్ రావు గ్రామ అధ్యక్షులు బి శేషగిరిరావు మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు , కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు , కార్యకర్తలు మద్దినేని నాగేశ్వరరావు ,కొత్తపెల్లి వెంకటేశ్వర్లు, చిన్నబ్బాయి, బి లక్ష్మీనారాయణ ,బత్తుల ప్రసాదు ,బత్తుల సుధా, నల్లబోతు వెంకటేశ్వర్లు ,గుప్తా రామారావు, జక్కుల పకీరు, నన్నే బోయిన సత్యం, పిల్లల మరి సత్యనారాయణ ,కొత్త పెల్లి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు ,బి అచ్చయ్య వల్లం కొండా వెంకట్రావు, టిడిపి నాయకులు తాళ్లూరు రాము ,మల్లాది సుధాకర్ మరియు లబ్ధిదారులు కోరట్ల పద్మ ,బొడ్డు శీను ,గుడ్ల కృప జ్యోతి, చల్లా రాములమ్మ ,ఉసికల శాంతమ్మ నాయుడు రూప లు చెక్కులు అందుకొని బట్టి కి కృతజ్ఞతలు తెలిపినారు.



# హిందు స్మశానవాటిక సుందరీ కరణ పనులను పరిశీలన

**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందు స్మశానవాటిక లో సుమారు యాభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫారం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను, సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిట్టింగ్ గ్యాలరీ, పూజగది, సెక్యూరిటి రూమ్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి గ్రేవీయర్డ్ లో పాదయాత్ర చేసి అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందు స్మశానవాటి కలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్ బ్లాక్, సిట్టింగ్ గ్యాలరీ, పూజగది నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. వాచ్ మాన్ రూమ్స్, పూజగది నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, మహేష్, సిద్దయ్య, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు..

## 2025-26 సీజన్ వరిధాన్యం కొనుగోళ్ల కోసం

# జిల్లాలోని మిల్లర్లు అగ్రిమెంట్లు, గ్యారెంటీలను సమర్పించండి



- మిల్లు సామర్థ్యంలో 50 శాతం ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేయాల్సింటున్నది.
- ప్రభుత్వ నిబంధనలను ఉల్లంచే మిల్లుల అనుమతులు రద్దు చేస్తాం?
- 2024- 25 సంవత్సరపు మిగిలిన సీఎంఆర్ ను గడువు లోపు పూర్తి చేయండి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి ఆదేశాలు జారీ

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని మిల్లర్ల యజమానులు 2025–26 ధాన్యం కొనుగోళ్ల విషయంలో వారి బ్యాంక్ గ్యారంటీలు, అగ్రిమెంట్ల ను పోరా సరఫరాల అధికారులకు అందజేయాల్సి ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని మిల్లర్లతో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు అగ్రిమెంట్లు, బ్యాంకు గ్యారంటీలను సకాలంలో అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యాదాద్రి జిల్లాలోని ప్రతి మిల్లు సామర్థ్యంలో కనీసం 50% ప్రభుత్వం అందజేసే వరి ధాన్యాన్ని తీసుకోవాల్సి ఉంటుందని, తీసుకున్న ధాన్యాన్ని బిల్లింగ్ చేయాలని అతను వీరారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని మిల్లర్లకు, పరోక్షంగా హెచ్చరించారు, అంతేగాక తీసుకున్న ధాన్యాన్ని బిల్లింగ్ చేయని మిల్లుల అన్ని రకాల అనుమతులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా గత 2024– 25 సిఎంఆర్ 83శాతం బియ్యాన్ని అందజేయడం జరిగిందని మిగిలిన 17 శాతం సీఎంఆర్ బియ్యాన్ని గడువులోపు ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుందని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసపాలాల అధికారి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ, సహాయ పౌరసత్రాల సంస్థ అధికారులు, జిల్లాలోని మిల్లర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

### 2025- 26 సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసే వరి ధాన్యం కోసం బ్యాంకు గ్యారెంటీలు ఇచ్చే స్థాయిలో మిల్లర్లు లేరు?

#### తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి పసుపునూరి నాగభూషణం స్పష్టం

గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం నుండి మిల్లర్లకు, సీఎంఆర్ ప్యాడి చార్జెస్, ట్రాన్స్‌పోర్టేషన్ చార్జీలు, తో పాటు ఇతరేతర ఖర్చులని 100 కోట్ల పైచిలుకు రూపాయలు రావాల్సి ఉన్నాయని, ఆర్థిక స్తోమతలు లేక, కృష్ణ పరిస్థితులలో మిల్లులు నిర్వహిస్తున్న యజమానులు కష్ట పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారని, ఈ పరిస్థితులలో ప్రభుత్వం కొనుగోలు చేసి ధాన్యం కొనుగోళ్ల కోసం 2025–26 సీజన్లో తాము 10 శాతం బ్యాంక్ గ్యారంటీలు, అగ్రిమెంట్లు చేసి ఇచ్చే పరిస్థితుల్లో యాదాద్రి భువనగిరి జిల్లా మిల్లర్లు లేరని తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి పసుపునూరి నాగభూషణం స్పష్టం చేశారు. యాదాద్రి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మిల్లర్లతో సమావేశం అనంతరం ఆయన టైమ్స్ ఆఫ్ వార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు జిల్లాలోని మిల్లర్లకు రావాల్సి ఉందని, క్లిష్ట పరిస్థితులలో మిల్లర్లు ప్రభుత్వానికి 10% గ్యారెంటీ ఇవ్వలేని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. మేము ప్రభుత్వానికి కట్టాల్సిన అమౌంట్ కంటే 100 కోట్ల రూపాయలు గత ఆరు సంవత్సరాల నుండి ప్రభుత్వం బకాయపడ్డదని నాగభూషణం ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు మీ పిల్లలకు బత్తాయి పడ్డ, రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాలు పాటించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీఎంఆర్ బియ్యం పెట్టేందుకు జిల్లాలోని నాగిరెడ్డి పెల్లిలో ఒకే ఒకే ఒక్క అన్ లోడింగ్ పాయింట్ ఉందని, అందుకోసం సకాలంలో మిగిలిన 17 శాతం సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయలేకపోతున్నామని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రాలలో అత్యధికంగా సిఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి డెలివరీ చేసిన విషయంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రం లో ప్రథమ స్థానంలో ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వం కొనుగోలు చేసే వడ్లను మిల్లులో దిగుమతి చేసుకుంటాం కానీ ప్రభుత్వం నుండి గత ఆరు సంవత్సరాల నుండి పిల్లలకు రావలసిన 100 కోట్లు రూపాయలను ప్రభుత్వ నుండి ఇప్పించాలని ఆయన జిల్లా యంత్రాంగంతో నాగభూషణం కోరుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-09-2025


## అడ్డు అదుపు లేకుండా
# ఊరూర జ్యువెలరీ, బంగారు దుకాణాలు

- బంగారం నాణ్యతలను దాచిపెట్టి జోరుగా మార్వాడీల బంగారం వ్యాపారం?
- చేసేదంతా నిబంధనల ఉల్లంఘన, అనైతిక వ్యాపారం?
- గ్రామ గ్రామాన, ఊరూర, జ్యువెలరీ, ఎలక్ట్రికల్, పెయింటింగ్ ఆయిల్, ఐరన్, ప్లంబర్, చాట్ బండార్, హెూటల్స్, కిరాణ సముదాయాలలో మార్వాడిల దుకాణాలు
- మార్వాడీలు ధరలు పెంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్న ఆరోపణలు
- ఆర్థిక అసమానతలకు గురి చేస్తున్నారంటూ తెలంగాణ స్వర్ణకారుల సంఘం వ్యాపార వర్గాల ఆందోళన?
- ఆర్బిఐ నిబంధనల మేరకు మనీలెండింగ్ లైసెన్స్‌లు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్, షాప్ ఎస్టాబ్లిష్మెంట్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, వెయిట్ అండ్ మెజర్మెంట్స్ అధికారులు నుండి లైసెన్స్‌లు లేకుండానే జోరుగా మార్వాడీల వ్యాపారం
- బంగారం విక్రయించే, తాకట్టు పెట్టుకునే జ్యువెలరీ దుకాణాలకు ఆర్బిఐ అనుమతితో ఎన్‌బిఎఫ్‌సి రిజిస్ట్రేషన్ లేకుండానే జోరుగా వ్యాపారాలు







టైమ్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

సమాజంలో అత్యంత ముఖ్యమైన వ్యాపార రంగాలలో బంగారం వ్యాపారం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. సంపద, విలువైన ఆస్తికి చిహిన్నం బంగారంగా పరిగణిస్తారు. భారతీయ సాంస్కృతిలో అంతర్గతపాత్రను బంగారం పోషిస్తుంది. ముఖ్యంగా దసరా దీపావళి అక్షయ తృతీయ వంటి పర్వదినాలలో బంగారాన్ని కొనుగోలు చేయడం శుభ సూచి కంగా తెలంగాణలోని అన్ని వర్గాల మహిళలు భావిస్తారు. గతంలో బ్రిటిష్ వాళ్ళు వ్యాపారం పేరిట భారతదేశంలో ప్రవేశించినట్లు, తెలంగాణ రాష్ట్రంలో పాన్ బ్రోకర్ వ్యాపారం చేసుకునేందుకు గుజరాత్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, తదితర రాష్ట్రాలకు చెందిన మార్వాడీబనియ వర్గానికి చెందిన వారు తెలంగాణలో ప్రవేశించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పట్టణాలలో, గ్రామాలలో పాన్ బ్రోకర్ వ్యాపారం పేరిట జువెలరీ షాపులను తెరిచి బంగారం వెండి వ్యాపాతలతోపాటు ఆభరణాలను కుదువ పెట్టుకుని డబ్బు ఇవ్వడం వంటి వ్యాపారాలను ప్రారంభించారు. దినదినాభివృద్ధిగా తమ వ్యాపారాలను విస్తరింప చేసుకోవడమే గాక, ఆయిల్ పెయింటింగ్ షాపులు, సానిటరీ వేర్ షాపులు, ఎలక్ట్రికల్, అన్ని రకాల స్పేర్ పార్ట్స్, ఐరన్, ప్లంబర్, గప్ చుప్ బండ్లు, చాట్ బండార్, స్వీట్, హెూటల్ తదితర వ్యాపార సముదాయలను విస్తరింప చేసుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఈ కారణంతో ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల వ్యాపార వర్గాలలో, స్వర్ణకారులలో భయాందోళనలు ఉ ప్పన్నం కావడమే గాక, తామందరం ఆర్థిక దోపిడీకి గురుతున్నామన్న భావన కలగడంతో తెలంగాణ రాష్ట్రంలో మార్వాడి గో బ్యాక్ ఉ ద్యమాన్ని శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల్లో బంగారం కొనుగోళ్లపై అవగాహన లేకపోవడం హాల్ మార్క్ అంటే ఏంటో నేటికీ చాలామంది తెలియక బంగారు ఆభరణాలు, బంగారాన్ని కొనుగోలు చేస్తూ మోసపోతుంటారన్న ఆరోపణలు కోకా కొల్లాలు. సంబంధిత శాఖలు బంగారం వ్యాపారానికి నియంత్రించే అధికారులు లేకపోవడంతో పుట్టగొడుగుల్లా మార్వాడీల జ్యువెలరీ, బంగారు దుకాణాలు వెలుస్తున్నాయి.

ముఖ్యంగా ఎవరైనా జ్యువలరీ, బంగారం, బంగారంకుదవ పెట్టుకోను వ్యాపారాలను కొనసాగించాలంటే చట్టపరమైన లైసెన్సును పొందాల్సింటుంది.

- బిఐఎస్ (బ్యూరో ఆఫ్ ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) నుండి రిజిస్ట్రేషన్ పొందాల్సింటుంది
- హాల్ మార్కింగ్ లేకుండా బంగారు ఆభరణాలు అమ్మకాలు చట్ట విరుద్ధం
- షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం దుకాణదారులు లైసెన్స్ లను పొందాల్సింటుంది
- రెవెన్యూ అధికారుల నుండి 1349 ఫస్లీలో రూపొందించిన మనీ లెండింగ్ లైసెన్సు తో పాటు టెక్ లైసెన్స్‌లను పొంది ఉండాలి.
- బంగారం ప్యూరిటీ (22కే 916, 18కే 750, మొదలగు బ్యూటీని వ్యాపారి స్పష్టంగా చూపించాలి
- ఆభరణాల తూకం కోసం వెయిట్ మెజర్మెంట్ అధికారుల నుండి సర్టిఫికేషన్ పొందిన తూకం యంత్రాలను మాత్రమే వాడాల్సింది
- బంగారం నాణ్యతను, దాచిపెట్టి వినియోగదారుడికి విక్రయిస్తే కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ 2019 కింద శిక్షార్హులు అవుతారు, మనీలాండరింగ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో పాటు ఇన్ కం టాక్స్ అధికారులు తనిఖీలను నిర్వహించే అవకాశం ఉంటుంది
- అంతేగాక జ్యువెలర్స్, బంగారం, బంగారు ఆభరణాలు విక్రయించే వారి వద్ద గూడ్స్, సర్వీసెస్ టాక్స్ ఐడెంటిఫికేషన్ నెంబర్ కచ్చితంగా కలిగి ఉండాలి
- బంగారాన్ని తాకట్టు పెట్టుకొని వడ్డీ వ్యాపారం చేసుకునేవారు కచ్చితంగా ఆర్బిఐ చట్టం 1934, బ్యాంకింగ్ చట్టం ఉల్లంఘన కింద శిక్షకు అర్హులవుతారు
- నగలు తరచూ మెయిన్ గోల్డ్‌తో తయారు చేశారు. అసలీ బంగారాన్ని కన్స్యూమర్స్ గుర్తించాలంటే అయస్కాంతాన్ని సమీపంలో ఉంచాలి. అసలైన బంగారం అయస్కాంతం సమీపానికి రాదు. కల్తీ బంగారంలో కలిగి ఉన్న తేడాలు గుర్తించగలరు.
- బంగారాన్ని సిరామిక్ ప్లేట్లో పెట్టండి అసలు బంగారం గీత పసుపు రంగులో, కృత్రిమ బంగారం గీతకు నలుపు లేదా బూడిద రంగు వస్తుంది.
- నథింగ్ బంగారంలో రాగి ఇత్తడి నికే ంటి లోహాలను కల్పి తయారుచేస్తారు, మంచి బంగారాన్ని తేవడానికి పల్చని బంగారు పూతతో కూయబడతాయి. అస్లీ బంగారం కంటే నకిలీ బంగారం ఎక్కువగా మెరుస్తుంది. ఓకే బంగారాన్ని గుర్తించేందుకు నైట్రిక్ ఆసిడ్ చిన్న ముక్కలు వేస్తే రంగు మారుతుంది. రేడియం బంగారు ఆభరణాలు ధరించడం చర్మవ్యాధులు వచ్చే ఆస్కారం ఉ ందని పరీక్షలకు చెప్తున్నారు.
- వైట్ వెనిగర్ ఉపయోగించి అసలీ, నకిలీ బంగారాన్ని గుర్తించవచ్చు. పసుపు రంగులో కనిపించేది ప్రతిదీ బంగారం కాదు నైట్రిక్ యాసిడ్ కొన్ని చుక్కలు వేస్తే రంగు మారుతుంది.
- ఇమిటేషన్ జ్యువలరీ ఆభరణాల బంగారం పెద్దగా మెరవదు.ఎరుపు రంగు కలిపిన పసుపు రంగులో ఉన్న బంగారం మెరుస్తూ కనిపిస్తుంది.
- గోల్డ్ మ్యాగ్నెట్ టెస్ట్, నైట్రిక్ యాసిడ్ రెస్ట్, ఆభరణాల మెటీరియల్ రాళ్లను బాగా పరిశీలించి ఇమిటేషన్ ఆభరణాల బరువును గమనించి, ఫినిషింగ్ చెక్ చేయించాలి. ఆభరణాల అంచులు గురుకుల ఉన్న అనుమానించాలి. తక్కువ ధరకు వస్తున్నాయని కొనుగోలు చేస్తే మోసపోతారు

ప్రజలకు తెలియని అండర్ స్టాండర్డ్ బంగారం, ఆభరణాల బూచి చూపెట్టి జ్యువెలరీ దుకాణాలను నిర్వహించే మార్వాడిలు, ఇతర బంగారం దుకాణాల యజమానులు ప్రజలకు మోసం చేస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు నిర్వహించబడుతున్న వివిధ వ్యాపార సముదాయాలపై సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి, వారు చేస్తున్న మోసాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని వ్యాపార వర్గాల నాయకులు కోరుతున్నారు.



## ప్రమాదాల రహిత పట్టణంగా
# భువనగిరి పట్టణాన్ని తీర్చిదిద్దుతా..

**జగదేపూర్ చౌరస్తా నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం. అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

గత నాలుగు దశాబ్దాలుగా భువనగిరి పట్టణాన్ని ప్రమాదాల రహిత పట్టణంగా తీర్చిదిద్దటంలో టిఆర్ఎస్ టిడిపి ఎమ్మెల్యేలు కృషి చేయలేదని, ప్రస్తుతం తమ ఆధీనంలో భువనగిరి పట్టణాన్ని నగరంగా తీర్చిదిద్ది ప్రమాదాల రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి కేంద్రం లోని భువనగిరి మున్సిపాలిటీలో కలిగి ఉన్న జగదేవ్ పూర్ చౌరస్తా నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యేతో పాటు అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, మున్సిపల్ డి ఈతో పాటు సంబంధిత అధికారులు, మున్సిపల్, కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో గోని ప్రజలకు హామీ ఇచ్చినట్లు పట్టణాన్ని నగరంగా మార్చేందుకు, చేపట్టాల్సిన ప్రధాన రోడ్ల విస్తరణతో పాటు సుందరీకరణ పనులను చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు.అకాల వర్షాలకు జగదే పూర్ రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలు చోటు చేసుకోవడం, ప్రయాణికులు మరణించడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.ఇటీవల రోడ్డు విస్తరణ పనులు చేపట్టే ముందు వ్యాపారస్తులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలతో మాట్లాడే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని వివరించారు. ప్రధాన రహదారుల ఇరువైపులా ఆక్రమించుకున్న షాపులను తొలగించిన తదనంతరం వారి ఉపాధి కోసం గతంలో ఏర్పాటుచేసిన షాపులను యధావిధిగా ఉంచేందుకు నేనే తీసుకోబోనున్నామని ఎమ్మెల్యే వివరించారు. నిర్మించబోయే రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్, గ్రిల్స్, ఫుట్ పాత్ ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధునాతనంగా రోడ్డును నిర్మిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

## తెల్లాకుల వెంకట నరసమ్మకు రాజకీయ నాయకుల నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్:

బోనకల్ గ్రామానికి చెందిన తెల్లాకుల వెంకట నరసమ్మ (వయసు 83) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వెంకట నరసమ్మ భౌతిక దేహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు మడుపల్లి గోపాలరావు, బోనల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, బి ఆర్ఎస్ నాయకులు, బోనకల్ మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు కూడా పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి, వీరు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన ఇతర నాయకులలో సిపిఎం నాయకులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు పంతు, జోనెపోయిన గురవయ్య, కొమ్మినేని పిచ్చయ్య, తెలుగుదేశం నాయకులు నందమూరి సత్యనారాయణ, అలాగే పలువురు సిపిఎం, కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ బూత్ రిపోర్ట్ అందజేత..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా షేక్పేట్ పరిధిలో బూత్ రిపోర్టును బాన్సువాడ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమర్పించారు. డిసిసి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి రిపోర్టును అందజేశారు. బూత్ సభ్యులను ఎంపిక చేసి ఈ తుది నివేదిక ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గణేష్, నందు పటేల్, యూ న్యూస్, హర్ష తోపాటు కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999